గృహలక్ష్మితో పేదల సొంతింటి కల సాకారం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి
- ఆత్మకూరు(ఎం)లో 359 మందికి గృహలక్ష్మి ప్రొసీడింగ్స్ అందజేత

మోటకొండూర్ : ఆరెగూడెంలో గ్రామపంచాయతీ భవనానికి శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 3 : దేశంలో ఎక్కడా లేని విధంగా సీఎం కేసీఆర్ పేదల కోసం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి పథకంతో పేదల సొంతింటి కల సాకారమవుతుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండలానికి చెందిన 359 మంది లబ్ధిదారులకు ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇండ్లలో అవినీతి, అక్రమాలు జరిగాయని, కమీషన్లు తీసుకోని కేవలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే అందజేశారని పేర్కొన్నారు. నేడు బీఆర్ఎస్ ప్రభుత్వం రాజకీయ పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నట్లు గుర్తుచేశారు. ప్రతి అవసరానికి ఓ పథకం ప్రవేశపెట్టి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తున్న ప్రభుత్వానికి ప్రజలంతా అండగా నిలిచి మరోసారి కేసీఆర్‌ను దీవించాలన్నారు. విడుతల వారీగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందజేస్తామని తెలిపారు. అలాగే ప్రభుత్వం అందజేసిన బతుకమ్మ చీరెలను నేటి నుంచి సంబంధిత అధికారులు పంపిణీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మాశ్రీశైలంగౌడ్, జడ్పీటీసీ నరేందర్‌గుప్తా, ఎంపీడీఓ యాదగిరి, ఎంపీఓ పద్మావతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బీసు చందర్‌గౌడ్, సర్పంచ్ జన్నాయికోడె నగేశ్, ఎంపీటీసీ యాస కవిత, సర్పంచ్‌లు ఉప్పలయ్య, రమేశ్‌గౌడ్, మాధవి, సత్తయ్య, తిరుమల్‌రెడ్డి, కమలమ్మ, ప్రమీల, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్లు కోరె భిక్షపతి, బీసు ధనలక్ష్మి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం దశరథగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ పంజాల వెంకటేశ్, నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధికి మద్దతుగా నిలువాలి

మోటకొండూర్ : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధికి ప్రజలు మద్దతివ్వాలని ప్రభుత్వవిప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం తథ్యమని పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్‌తోనే గ్రామాలు సుభిక్షంగా మారాయని, దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలోనే మెరుగైన మౌలిక వసతులను ప్రజలు పొందుతున్నారని పేర్కొన్నారు. పట్టణాలకు ధీటుగా పల్లెలు సైతం అభివృద్ధి చెందుతున్నాయని తెలిపారు. పల్లెల్లో మౌలిక వసతుల కల్పన కోసం సీఎం కేసీఆర్ ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళ్తున్నట్లు తెలిపారు.

కార్యక్రమంలో ఎంపీపీ పైళ్ల ఇందిరాసత్యనారాయణరెడ్డి, జడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ఇల్లెందుల మల్లేశ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొట్ల యాదయ్య, పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎగ్గిడి బాలయ్య, బీఆర్ఎస్‌వై మండలాధ్యక్షుడు బీస కృష్ణంరాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు చామకూర అమరేందర్‌రెడ్డి, సిరిపురం నర్మద, ఆడెపు విజయ, సూదగాని సత్తెమ్మ, మల్గ ఎట్టమ్మ, మేరి, బాలసిద్ధులు, ఎంపీటీసీలు పన్నాల అంజిరెడ్డి, జ్యోతిలక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు బురాన్, పంచాయతీరాజ్ ఏఈ రమేశ్, సెక్రటరీ జనరల్స్ ఎర్ర మల్లేశ్‌యాదవ్, పన్నాల నవీన్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ గంధమల్ల మధు, బీఆర్ఎస్‌వై నియోజకవర్గ నాయకులు జివిలి కపల్లి వెంకటేశ్, బొట్ల శ్రీనివాస్, కాసుల లవన్‌రెడ్డి, జహంగీర్, క్యాసగల్ల శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

నేడు తుర్కపల్లిలో ప్రభుత్వ విప్ పర్యటన

తుర్కపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసేందుకు ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి బుధవారం మండలంలో పర్యటించనున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి మంగళవారం తెలిపారు. మండలంలోని బీల్యాతండా, బద్దుతండా, రాంపూర్‌తండాలో గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపనలతోపాటు సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాళ్లు, కల్వర్టుల నిర్మాణానికి శంకుస్థాపనలు చేయనున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాలకు బీఆర్ఎస్ శ్రేణులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.

బొమ్మలరామారం : నిధులివ్వాలని డీసీసీబీ చైర్మన్ మహేందర్‌రెడ్డికి వినతి పత్రం ఇస్తున్న బీఆర్ఎస్ గిరిజన విభాగం నాయకులు

ఈద్గాహ్ నిర్మాణానికి స్థలం కేటాయించండి

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి ముస్లింల వినతి

ఆత్మకూరు(ఎం), అక్టోబర్ 3 : మండలంలోని పల్లెర్ల గ్రామంలో ఈద్గాహ్, ఖబ్రస్తాన్‌ల నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం గ్రామంలోని ముస్లింలు డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ముస్లిం అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు అబ్బాస్, కార్యదర్శి రహీం, అంజాద్, జాపర్, హైమద్, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, శేఖర్ పాల్గొన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

బొమ్మలరామారం : మండలంలోని చీకటిమామిడి చౌరస్తా నుంచి వాలుతండా, చౌదర్‌పల్లి, కాండ్లకుంటతండా నుంచి మర్యాల వరకు బీటీ రోడ్డు రెన్యూవల్ పనులు చేపట్టాలని కోరుతూ బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండలాధ్యక్షుడు ధీరావత్ రాజన్ నాయక్, మండల ఉపాధ్యక్షుడు ధీరావాత్ పాచ్యానాయక్ ఆధ్వర్యంలో మంగళవారం డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. వెంటనే హెచ్‌ఎండీఏ నిధుల నుంచి రూ.1.20 కోట్లు మంజూరు చేయించారు. దాంతో ఆయా గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. భువనగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధీరావత్ లింగానాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ బేద్యానాయక్, మాజీ డైరెక్టర్ శ్రీనివాస్‌నాయక్, బీఆర్ఎస్ విద్యార్థి విభాగం మండలాధ్యక్షుడు బాల్‌సింగ్‌నాయక్, యువజన విభాగం జనరల్ సెక్రటరీ జైపాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శి రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లలను ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులకు అందజేస్తున్న ఎంపీపీ సుశీల

మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- ఎంపీపీ సుశీలారవీందర్

తుర్కపల్లి, అక్టోబర్ 3 : మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎంపీపీ భూక్యా సుశీలారవీందర్ అన్నారు. మండల కేంద్రంతోపాటు వెంకటాపురం, వేల్పుపల్లి, దత్తాయపల్లి, వీరారెడ్డిపల్లి, వాసాలమర్రి, తిరుమలాపురం, మల్కాపురం, ముల్కలపల్లి, నాగాయపల్లి, రుస్తాపురం, పల్లెపహాడ్, శ్రీనివాసపురం గ్రామాలకు ప్రభుత్వం అందజేసిన చేపపిల్లలను ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, మత్స్యకారులకు పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్, ఎంపీఓ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ ఇన్నారెడ్డి, బీఆర్ఎస్ సెక్రటరీ జనరల్ పరమేశ్, కో ఆప్షన్ సభ్యుడు రహమత్ షరీఫ్, భాస్కర్‌నాయక్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శ్రీధర్‌గౌడ్

ప్రభుత్వ విప్ సునీతను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

- బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు శ్రీధర్‌గౌడ్

యాదగిరిగుట్ట, అక్టోబర్ 3 : రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీలో గెలిపిస్తామని బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి అన్నారు. మంగళవారం పట్టణంలో బీఆర్ఎస్ పట్టణ ముఖ్య కార్యకర్తలు, బూత్, వార్డు అధ్యక్షుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. త్వరలో పట్టణంలోని వార్డుల్లో సమావేశాలు నిర్వహించి కార్యకర్తలకు అవగాహన కల్పిస్తామన్నారు. సత్యనారాయణ, చంద్రం, శ్రీనివాస్, నర్సింహ, పవన్, సాయి, శ్రీనివాస్‌రెడ్డి, సుజాత, స్వాతి, ఆండాలు, రామస్వామి, భాస్కర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, చిత్తర్ల బాలయ్య పాల్గొన్నారు.

బతుకమ్మ చీరెల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలి

- సమీక్షా సమావేశాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు

ఆత్మకూరు(ఎం) : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీఓ యాదగిరి

ఆత్మకూరు(ఎం), అక్టోబర్3 : ప్రభుత్వం ఆడబిడ్డల కోసం అందజేసిన బతుకమ్మ చీరెల పంపిణీపై మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ యాదగిరి మాట్లాడుతూ.. బుధవారం నుంచి మూడు రోజులపాటు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో రేషన్ డీలర్లు, పంచాయతీ కార్యదర్శులు, వీఓఏలు చీరెలు పంపిణీ చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీపీ తండ మంగమ్మ, తాసీల్దార్ ఆండాలు, ఎంపీఓ పద్మావతి, ఆర్ఐ యాదగిరి, ఏపీఓ రమేశ్, ఏపీఎం కిరణ్ పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, రేషన్ డీలర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ సుశీలారవీందర్, మండల ప్రత్యేకాధికారి శ్యాంసుందర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందజేసిన బతుకమ్మ కానుకలను సక్రమంగా పంపిణీ చేయాలని సూచించారు. సమావేశంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ ఇన్నారెడ్డి, ఏపీఎం యాదగిరి పాల్గొన్నారు.

గుండాల : మహిళలందరికీ బతుకమ్మ చీరెలు అందేలా చూడాలని ఎంపీపీ అమరావతీశోభన్‌బాబు అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో బతుకమ్మ చీరెల పంపిణీపై జరిగిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడారు. తాసీల్దార్ జాల కుమారి, ఎంపీడీఓ శ్రీనివాసులు, ఎంపీఓ జనార్దన్‌రెడ్డి, ఏపీఎం అంజయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-310380-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం...
మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
పూర్తి వివరాలకు:
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం,
గ్రా॥ చర్లపల్లి, మం॥ నల్లగొండ.
నల్లగొండ: 9182777626 | నల్లగొండ: 9182777635 | దేవరకొండ: 9182777635
హాలియా: 9182777059 | సూర్యాపేట: 9182777630 | భువనగిరి: 9182777638
మిర్యాలగూడ: 9182777059 | కోదాడ: 9182777196 | తొలుపునూరు: 9182777638

జాతీయ ఫెన్సింగ్ పోటీలకు బీసీ గురుకుల విద్యార్థులు

బొమ్మలరామారం, అక్టోబర్ 3 : మండలంలోని చీకటిమామిడిలోని బీసీ గురుకుల పాఠశాల విద్యార్థులు గత వారం వరంగల్ జిల్లా హనుకొండలో జరిగిన రాష్ట్ర స్థాయి ఫెన్సింగ్(కత్తిసామ్) పోటీల్లో పాల్గొని నలుగురు జాతీయ ఫెన్సింగ్ క్రీడలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ స్వప్న తెలిపారు. ఎంపికైన విద్యార్థులు పంజాబ్‌లో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొననున్నట్లు చెప్పారు. మంగళవారం విద్యార్థులకు షీల్డ్ అందజేసి అభినందించారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాత

రాజాపేట, అక్టోబర్ 3 : మండల కేంద్రంలో మంగళవారం సాంస్కృతిక సారథి కళాబృందం ఆధ్వర్యంలో ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత, హరితహారంతోపాటు రైతుబంధు, రైతుబీమా, దళితబంధు, కల్యాణలక్ష్మి, బీసీబంధు, ఆసరా పింఛన్లపై తమ ఆటపాటలతో కళాకారులు వివరించారు. కళాకారులు శంకర్, చరణ్‌రాజ్, జహంగీర్, కృష్ణ, శంకరయ్య, లావణ్య, పరంజ్యోతి పాల్గొన్నారు.

యాదగిరిగుట్ల మండల సమావేశం

యాదగిరిగుట్ట, అక్టోబర్ 3 : యాదగిరిగుట్ట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చీర శ్రీశైలం అధ్యక్షతన మంగళవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రధానంగా విద్యుత్ సరఫరా, మిషన్ భగీరథ నీటి సరఫరాపై చర్చించారు. తాసీల్దార్ కార్యాలయంలో సర్వేయర్ అందుబాటులో ఉండడం లేదని పలువురు ప్రజాప్రతినిధులు సమావేశంలో ప్రశ్నించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అనూరాధ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి పాల్గొని మాట్లాడారు. బుధవారం నుంచి మూడు రోజులపాటు మండలవ్యాప్తంగా బతుకమ్మ చీరెలు పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు. అలాగే మండల వ్యాప్తంగా క్రీడా ప్రాంగణాలకు క్రీడా సామగ్రిని అందజేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, మండల వైద్యాధికారి వంశీకృష్ణ, వ్యవసాయాధికారి రాజేశ్‌కుమార్, సర్పంచులు తోటకూరి బీరయ్య, ఆరె స్వరూప, కానుగు కవిత, బైరగాని పుల్లయ్యగౌడ్, విద్యుత్ ఏఈ, ఆర్ఐ పాల్గొన్నారు.